అసంక్రమిత వ్యాధులను హెచ్‌ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలి

జిల్లా వైద్యాధికారి అంబరీష

మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి అంబరీష

మహబూబాబాద్, మార్చి 1: అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి జాతీయ కేసులను హెచ్‌ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా వైద్యాధికారి అంబరీష సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో మహబూబాబాద్ డివిజన్ పరిధిలోని 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలకు హెల్త్ మేనేజ్‌మెంట్ ఇండికేటర్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ.. వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణుల నమోదు కార్యక్రమం, బాలింతల సంరక్షణ చర్యలు, హెచ్‌ఐవీ, టీబీ, కుష్టు కేసులను హెచ్‌ఎంఎస్ పోర్టల్‌లో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందుశ్రీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారి కృష్ణార్జునరావు, డిప్యూటీ డెమోకొప్పు ప్రసాద్, డీపీఎం రవీందర్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, ఇన్‌చార్జి డీపీహెచ్ఎన్‌వో మంగమ్మ, డీపీఎం మాధురి, ఐసీటీసీ రమేశ్, డీడీఎం సౌమిత్ పాల్గొన్నారు.

మూడు ఉద్యోగాలు సాధించిన పుష్పలత

కేసముద్రం: పుష్పలత

కురవి : ఉద్యోగాలు సాధించిన వెంకటేశ్వర్లు-గీత దంపతులు

కేసముద్రం, ఫిబ్రవరి 1: మండల కేంద్రానికి చెందిన గట్ల పుష్పలత మూడు ఉద్యోగాలు సాధించింది. గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాల్లో ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. గత ఆగస్టు నెలలో జరిగిన డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీ పరీక్షలు పుష్పలత రాయగా, ఇటీవల ఫలితాలు విడుదలయ్యాయి. డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్, పీజీటీలో ఉద్యోగం సాధించింది. టీజీటీ ఉద్యోగం కూడా వచ్చే అవకాశం ఉందని ఆమె తెలిపారు.

దంపతులకు డబుల్ ఉద్యోగాలు

కురవి, మార్చి 1 : కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన గంధసిరి వెంకటేశ్వర్లు, గీత దంపతులకు ఒక్కొక్కరికి రెండు చొప్పున ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి. వెంకటేశ్వర్లు డిగ్రీకళాశాల లెక్చరర్, జూనియర్ కళాశాల లెక్చరర్ రెండు పోస్టులకు, గీత పీజీటీ, టీజీడీ పోస్ట్‌లకు ఎంపికయ్యారు. డబుల్ ఉద్యోగాలు సాధించిన దంపతులను నేరడ గ్రామస్తులతోపాటు మండలానికి చెందిన విద్యావంతులు అభినందించారు.

ప్రతి ఇంటికీ భగీరథ నీటిని అందించాలి

పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, మార్చి 1 : మిషన్ భగీరథ ద్వారా శుద్ధి చేసిన జలాలను పట్టణంలోని ప్రతి ఇంటికీ అందించాలని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఈదులపూసపల్లి రోడ్డులో రోడ్డు విస్తరణ పనుల్లో ధ్వంసమైన భగీరథ పైపులైన్లను పునరుద్ధరించగా, ఆయన పరిశీలించి మాట్లాడారు. పైపులైన్ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు తాగునీటి సరఫరాను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, మార్నేని కిరణ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, MOHAMMED YAKUB PASHA (New Name), previously called MOHAMMED YAKOOB PASHA (Old Name), R/o. H.No. 3-27, Thirumalayapally Village, Rayaparthy Mandal, Warangal Dist.-506314, Telangana State, India. solemnly declare.

CHANGE OF NAME
I, MANDA TREASA LORUHAMAH, D/o. MANDA SYDNEY, R/o. MC-52, Manjur Nagar, Jayashankar Bhupalpally, Telangana. My mother Name is VELPULA KARUNAVATHI alias MANDA KARUNAVATHI is one and the same vide affidavit Dt. 27-02-2024 before public for all further purposes.

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME
★I, KONA SRIKAR (New Name), previously called KONBOINA SRIKER (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, T.S., India, and solemnly decalre.
NTW-16924

★I, FARZANA SULTANA, R/o. H.No. 2-50/C, Bhimaram, Hasanparthy Mandal, Hanamakonda, TS. I have Changed My Name as FARZANA BEGUM, W/o. Mohammed Akther Hussain.
NT-328057

B.SC NURSING ADMISSIONS

★B.Sc, Nursing (Boys & Girls) Admissions are Available 2023-2024, at MEDHA INSTITUTE of Nursing & Diagnostic Sciences, Near Relief Hospital, Paidipally, Warangal. NO EAMCET, NO NEET Only 10+2. Contact (or) Whatsapp: 8801456289 & 7675882992.
NTW-0353

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

పనిచేసే అధికారులకే గుర్తింపు

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయసీతక్క

కొత్తగూడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క

కొత్తగూడ, మార్చి 1 : 'వచ్చామా... పనిచేశామా.. వెళ్లా మా'... అంటూ వచ్చే అధికారులకు ఎలాంటి గుర్తింపు ఉండదని, ప్రజల్లోకి చొచ్చుకొని వెళ్లి, వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించే అధికారులకే ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తుందని పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయసీతక్క అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ.. ప్రతి పల్లెను అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. 'జీతం తీసుకున్నామా.. నెలగడిచిందా'.. అనేది చూడకుండా పదితరాలు గుర్తుంచుకునేలా పని చేయాలన్నారు. గతంలో పనిచేసిన ఐటీడీఏ పీవో శర్మను ఇప్పటికీ తరతరాలు గుర్తుంచుకున్నాయంటే, ఆయన చేసిన పనులే కారణమన్నారు. రానున్న ఎండకాలంలో మూడు నెలల పా టు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నా రు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి సమస్యలున్నా దృష్టికి తీసుకురావాలన్నారు. విద్య, వైద్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికే ప్రభు త్వం మొదటి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి కొత్తగూడ, గంగారం మండలాలకు రూ.12 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. ములుగు ని యోజకవర్గంలో అనుసంధానమైన గ్రామాలున్నాయ ని, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలో గ్రామాలు ఉండడంతో కొంత ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అధికారులు గ్రామస్థాయిలో పనిచేస్తేనే సమస్యలు రావన్నారు. నిధుల మంజూరులో తన వం తు పాత్ర పోషిస్తానని చెప్పారు. గాంధీనగర్, కొత్తగూడ గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంభించారు. కా ర్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ సురేశ్, విద్యుత్ శాఖ ఎస్‌ఈ నరేశ్, డిప్యూటీ సీఈవో నర్మద, పంచాయ తీ అధికారి హరిప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఎంపీపీ విజయ, జడ్పీటీసీ పుష్పలత పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాల అభివృద్ధే ధ్యేయం

గంగారం : ఏజెన్సీ గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం ఆమె మండల కేంద్రంలోని 2.70కోట్లతో నిర్మించిన కస్తూర్బాగాంధీ పాఠశాలను ప్రారంభించడంతోపాటు రూ.2.30 కోట్లతో నూతన జూనియర్ కళాశాలకు భూమి పూజ చేశారు. వివిధ గ్రామాలకు మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జెజ్జరి వంశీయుల సడలమ్మజల్ జిందారాజు వంశీయులు మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ఆలయంలోకి స్వాగతం పలికారు. బావురుకొండలో గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించి ఈసం నర్సయ్యకు జీరో బిల్లును అందజేశారు. అనంతరం కోమట్లగూడెంలో మంత్రిని సన్మానించారు. డీఎస్పీ తిరుపతిరావు, పంచాయతీరాజ్ ఈఈ సురేశ్, విద్యుత్ ఎస్ఈ నరేశ్, డిప్యూటీ సీఈవో నర్మద, ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ రమ పాల్గొన్నారు.

మానుకోట ఎస్పీ బదిలీ

ఇక్కడకు కేకన్ సుధీర్‌రాంనాథ్

మహబూబాబాద్, మార్చి 1 : మానుకోట ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ బదిలీ అయ్యారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఐపీఎస్‌ల బదిలీలు కాగా, రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో (మంచిర్యాల) డిప్యూటీ కమిషనర్‌గా పని చేస్తున్న కేకన్ సుధీర్‌రాంనాథ్‌కు పదోన్నతి కల్పించి మహబూబాబాద్ ఎస్పీగా నియమించారు.

ఇంటర్ ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతం

మహబూబాబాద్ రూరల్, మార్చి 1 : జిల్లాలోని 19 పరీక్ష కేంద్రాల్లో శుక్రవారం ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లిష్ ప్రశాంతంగా ముగిసింది. జనరల్ విభాగంలో 3,561మందికి 3,393 మం ది పరీక్షకు హాజరు కాగా, 168 మంది గైర్హాజరు అయ్యారని, ఒకేషనల్ విభాగంలో 1,288 మంది కి 1,154 మంది పరీక్ష రాసినట్లు జిల్లా ఇంటర్ అధికారి సత్యనారాయణ తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశాయన్నారు.

మాజీ ఎమ్మెల్యే రెడ్యా పరామర్శ

చిన్నగూడూరు, మార్చి 1 : మండలంలోని ఉగ్గంపల్లికి చెందిన కే వెంకటమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆమె మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

మేడిగడ్డ బరాజ్‌కు మరమ్మతు చేయాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 1 : మేడిగడ్డ బరాజ్‌కు వెంటనే మరమ్మతు పనులు చేయాలని శుక్రవారం జిల్లా రైతులు కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. సాగు నీటి కోసం అరిగోస పడుతున్నామన్నారు. మూడు పిల్లర్లు కుంగిపోయాయనే సాకుతో రైతుల ను ఆగం చేస్తున్నారని, పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటి కష్టాలు తగ్గుతూ వచ్చాయని, ఇప్పు డు మళ్లీ కాల్వలు, చెరువులు ఎండుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సాగునీళ్లు అందించాలని కోరారు.

జిల్లా ఉద్యాన అధికారిగా మరియన్న

మహబూబాబాద్ : జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారిగా జీనుగు మరియన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన సూర్యనారాయణ బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వెళ్లా రు. మరియన్న ఇంతకుముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పనిచేశారు. అనంతరం మరియన్న కలెక్టర్ అ ద్వైత్ కుమార్ సింగ్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

తొర్రూరు, మార్చి 1: రక్తదానం ప్రాణదానంతో సమానమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్‌కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, నాయకులు పెదగాని సోమయ్య, సంస్థ ప్రతినిధులు పయ్యావుల ప్రవీణ్‌యాదవ్, పూర్ణాచారి, రమాకాంత్, చందురెడ్డి, రాజు, ప్రవీణ్, ప్రకాశ్, డాక్టర్ హితేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

కురవి, మార్చి 1 : తన తల్లి బుక్క వీరమ్మ జ్ఞాపకార్థం ప్రభుత్వ ఉపాధ్యాయుడు బీవీబీ ప్రసాద్ శుక్రవారం కురవి జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులు 55 మందికి పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎండీ వహీద్, ఉపాధ్యాయులు బొందిలి వెంకన్న, మల్లికార్జున రావు, జీఎన్ చారి, విజయరాజ్, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, జ్యోతి, శ్రీధర్, రవీందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సామగ్రిని అందజేస్తున్న సిబ్బంది

పారదర్శకంగా ఎంపిక చేయాలి

ఎమ్మెల్యే మురళీనాయక్, చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, మార్చి 1: నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌లో వ్యాపారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్, చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధికారులకు సూచించారు. కోర్టు రోడ్డులోని వెజ్, నాజ్‌వెజ్, ఫ్రూట్స్, పూల వ్యాపారుల కోసం నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వారు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వెజ్, నాజ్ వెజ్, ఫ్రూట్స్, పూలు అందేలా ఏర్పాటు చేసిన ఈ మార్కెట్‌లో వినియోగదారులకు ఎలాంటి ఆటంకం రాకుండా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, డీఈ ఉపేందర్, కౌన్సిలర్లు సూర్నపు సోమయ్య, చిట్యాల జనార్దన్, ఎడ్ల వేణు మాధవ్, పోతరాజు రాజు, బోనగిరి గోపీరత్నం, నాయకులు గణపురపు అంజయ్య, గంగాధర్, కోడి శ్రీనివాస్, ఏఈ సురేశ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిశోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

పానుగోడు గ్రామాన్ని దత్తత తీసుకుంటా

- పాఠశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా
- ప్రముఖ విద్యావేత్త కోరె వెంకన్న

మాట్లాడుతున్న కోరె వెంకన్న

గూడూరు, మార్చి 1 : కన్నతల్లిలాంటి సొంతగ్రామం పానుగోడును దత్తత తీసుకుంటానని, ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తానని ప్రముఖ విద్యావేత్త, కేవీ ఐఏఎస్ కోచింగ్ సంస్థల అధిపతి కోరె వెంకన్న తెలిపారు. శుక్రవారం ఆయన పానుగోడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మాట్లాడుతూ.. గతంలో తాను పానుగోడు పాఠశాలను దత్తత తీసుకుని అభివృద్ధికి చేశానన్నారు. కొంతమంది తనను ఇబ్బందిపెట్టడంతో పాఠశాల అభివృద్ధికి దూరంగా ఉండాల్సి వచ్చిందని చెప్పారు. విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం తిరిగి పాఠశాలను దత్తత తీసుకుని మౌలిక వసతులతోపాటు సొంతంగా ఉపాధ్యాయులను నియమించి, వారికి నెలవారీగా వేతనాలు చెల్లించి, పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఈ వేసవిలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఆసక్తి ఉన్నవారికి సొంత ఖర్చులతో సమ్మర్ క్లాసులను నిర్వహిస్తానని చెప్పారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని సైతం దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని, ఇందుకోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ కత్తి వెంకన్న, కోరే రాంబాబు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుటే కాంగ్రెస్ నాయకుల దాడి

న్యాయం చేయాలని బాధితుడి వేడుకోలు

దాడికి గురైన శివకృష్ణ

గూడూరు, మార్చి1 : పోలీస్‌స్టేషన్ గేటు ఎదుటే అణగారిన వర్గానికి చెందిన ఓ వ్యక్తిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అనుచరులు దాడి చేశారు. పొనుగోడు గ్రామానికి చెందిన బాధితుడు పెరుమాండ్ల శివకృష్ణ కథనం ప్రకారం.. శివకృష్ణ శుక్రవారం గ్రామంలో జరిగిన ఓ గొడవ విషయంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు మిత్రులతో కలిసి వచ్చాడు. అక్కడే ఉన్న కానిస్టేబుల్స్ శివకృష్ణకు సంబంధించిన ఒక మిత్రుడిని పోలీస్ స్టేషన్‌లోకి అనుమతించి, మిగిలిన వారిని స్టేషన్ ఎదుట వేచి ఉండాలని చెప్పారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ముగ్గురు కాంగ్రెస్ నాయకులు శివకృష్ణపై స్టేషన్ గేటు ఎదుటే దాడి చేశారు. కులం పేరుతో దూషించారు. తనపై దాడి చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు శివకృష్ణ తెలిపారు.

మెగా డీఎస్సీలో వ్యాయామ ఉపాధ్యాయ అభ్యర్థులకు నిరాశే

చిన్నగూడూరు, మార్చి 1: నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన కోసం మెగా డీఎస్సీ పేరిట ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వ్యాయామ ఉపాధ్యాయ అభ్యర్థులకు మొండిచెయ్యే మిగిలిందని గంగాధరి అనిల్, బాలమల్లు తెలిపారు. శుక్రవారం వారు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా పీఈటీ పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని కోరారు. వ్యాయామ విద్యలో రాష్ట్రం వ్యాప్తంగా 1600 పోస్టులు ఖాళీగా ఉండగా, 182 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 2000 మంది నిరుద్యోగ పీఈటీలు ఉండగా, 2 పోస్టుల భర్తీకి మాత్రమే ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంపై నిరుద్యోగులు ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పీఈటీ పోస్టుల సంఖ్యను పెంచి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్తాఫా, రవి, సతీశ్, కిరణ్ తదితరులు ఉన్నారు.

మేడిగడ్డకు తరలిన బీఆర్ఎస్ నేతలు

పెద్దవంగర, మార్చి 1 : చలో మేడిగడ్డకు మండలంలోని బీఆర్ఎస్ నేతలు శుక్రవారం భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ రైతులను ఆగం చేయాలని, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను విధ్వంసం చేయాలని కాంగ్రెస్ చూస్తోందని మండిపడ్డారు. మేడిగడ్డకు తరలిన వారిలో బీఆర్ఎస్ మండల, అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, బీఆర్ఎస్ నేతలు సోమనర్సింహరెడ్డి, సుధీర్ కుమార్, సమ్మయ్య, జ్ఞానేశ్వరాచారి, వెంకట్రామయ్య, పటేల్ నాయక్, కుమారస్వామి, వీరన్నయాదవ్ పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

పెద్దవంగర, మార్చి 1 : శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని చిన్నవంగరలో ఎన్ఆర్ఐ, బీఆర్ఎస్ నాయకుడు సునీల్‌కుమార్ రెడ్డి ఆర్థిక సహకారంతో కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ గౌడ కులస్థుల ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘ నాయకులు తెలిపారు. గౌడ సంఘ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కమలాకర్‌గౌడ్, భిక్షంగౌడ్, సత్యనారాయణగౌడ్, లింగయ్యగౌడ్, రమేశ్ గౌడ్ పాల్గొన్నారు.

జూనియర్ లెక్చరర్ విభాగంలో వీరేందర్‌కు ప్రథమ ర్యాంకు



గూడూరు, మార్చి 1 : ప్రభుత్వం ప్రకటించిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో మండలంలోని గుండెంగ గ్రామ పరిధి తేజావత్ తండాకు చెందిన తేజావత్ వీరేందర్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. జూనియర్ లెక్చరర్ హిందీ విభాగంలో 185 మార్కులు సాధించాడు. పేదరికంలో పుట్టిన వీరేందర్‌కు గతంలో పీజీటీ హిందీ విభాగంలో 197.25 మార్కులతో 15వ ర్యాంకు సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. తాజాగా, ప్రకటించిన హిందీ పండిట్ లెక్చరర్ విభాగంలో మొదటి ర్యాంకు సాధించాడు.

ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దేవేందర్ రెడ్డి

తొర్రూరు, మార్చి 1 : ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తొర్రూరులోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ హనుమాండ్ల దేవేందర్‌రెడ్డిని ఏకగ్రీవంగా నియమించినట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ మధుసూదన్ తెలిపారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో దేవేందర్‌రెడ్డిని నియమించినట్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ట్రస్మాకు చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడంలో సహకరించిన జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాశ్, కార్యదర్శి యాకాంతంగౌడ్, కోశాధికారి వీ అప్పారావు, జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. అడ్వైజర్ కే శంబారెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఏ వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడిగా ఖాలీద్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అస్వస్థతకు గురైన విద్యార్థినితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

విద్యార్థినులకు అస్వస్థత

- బాలికల హాస్టల్‌లో వాంతులు, విరేచనాలతో ఇబ్బందులు
- తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం, మార్చి 1 : కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలోని జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలికల వసతి గృహంలో విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాలుగు రోజుల క్రితం ఫుడ్ పాయిజన్‌తో సుమారు 40 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో ఇబ్బందిపడ్డారు. ఈ విషయం బయటికి పొక్కకుండా రహస్యంగా వారికి చికిత్స అందించారు. ఇందులో 30 మంది కోలుకోగా మరో 10 మంది చికిత్స పొందుతున్నారు. కాగా, శుక్రవారం ఎమ్మెల్యే మురళీనాయక్ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. అస్వస్థతకు గురైన విషయాన్ని విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మెనూ పాటించడం లేదని, రెండు రోజులకు ఒకసారి సాంబార్ చేస్తున్నారని, నాణ్యత గల భోజనాన్ని అందించడం లేదని విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని ప్రిన్సిపాల్ శోభారాణిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే భోజనంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, శుభ్రమైన తాగు నీటితోపాటు మెనూ కచ్చితంగా పాటించాలని సూచించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట సింగిల్ విండో వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వర్‌రావు, అంబటి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండారు వెంకన్న, ముదిగిరి సాంబయ్య, తరాల వీరేశ్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

కేసముద్రం, ఫిబ్రవరి 1 : మండలంలోని పెనుగొండ గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఎంపీటీసీ దుబ్బాకుల వెంకన్న ప్రారంభించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కాలేరు యాదగిరి, చిన్న లక్ష్మయ్య, గట్టు మల్లయ్య, పూసపాటి నాగమణి, లింగయ్య, శీలం అయిలయ్య, కాముని శ్యాము, నిమ్మల ఉప్పలయ్య, తాటి శ్రీను, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

డోర్నకల్, మార్చి 1 : మండలంలోని గొల్లచర్ల, లింగ్యాతండా పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ కృష్ణవేణి శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. ఆమె వెంట ఆర్ఐ రామ ఉన్నారు.

స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

కేసముద్రం, మార్చి 1 : డ్వాక్రా సంఘాల ద్వారా రుణం పొందుతున్న మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అడిషనల్ డీఆర్డీవో జయశ్రీ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'లక్పతి దీదీ' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం వీవోఏలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలన్నారు. ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తున్నందున సద్వినియోగం చేసుకొని, తిరిగి చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవో వివేకారామ్, మండల సమాఖ్య కార్యదర్శి హసీనా, కోశాధికారి ఉమ, ఏపీఎం రాజవీర్, సీఏలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్, మార్చి 1 : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం, ఏఐటీయూసీ అనుబంధ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని లేబర్ కార్యాలయంలో జూనియర్ క్లర్క్ భరత్‌కు వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్, భవన నిర్మాణ కార్మిక అనుబంధ సంఘం జిల్లా కార్యదర్శి మంద శంకర్, బోడ రవి, గులగట్టు శ్రీనివాస్, బామల శేఖర్, బొమ్మెర సురేశ్, మహమూద్, భీమ్ పాల్గొన్నారు.

నూతన భవనం నిర్మించాలి

మహబూబాబాద్, మార్చి 1 : ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే మురళీనాయక్‌కు ఆయన ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. శిథిలావస్థలో ఉన్న జూనియర్ కళాశాలకు ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందన్నారు. వెంటనే నూతన భవనం నిర్మించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో జిల్లా కన్వీనింగ్ గుగులోత్ సూర్యప్రకాశ్, గంధసిరి జ్యోతిబసు, జిల్లా నాయకులు వీరేందర్, రాకేశ్, మహేశ్, నవీన్ పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్‌ను ఎస్సీలకు కేటాయించాలి

ఇనుగుర్తి, మార్చి 1 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని ఎస్సీలక కేటాయించాలని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుజ్జునూరి బాబురావు శుక్రవారం ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తాను 1988 నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని, తనకే మార్కెట్ చైర్మన్ పదవిని ఇవ్వాలని కోరినట్లు బాబురావు తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

మాదిగలకు సముచిత స్థానం కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 1 : మాదిగలకు రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కే ఎల్లయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేటీఆర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు మూడు ఎంపీ స్థానాలు కేటాయించాలన్నారు. నాగరాజు, ఉపేంద్ర, రాధ, వెంకన్న పాల్గొన్నారు.

ముగిసిన ప్రజావేదిక

కేసముద్రం, మార్చి 1 : మండల కేంద్రంలో మూడు రోజులుగా జరిగిన ప్రజావేదిక శుక్రవారం ముగిసింది. ఉపాధి పథకంలో భాగంగా గ్రామాల్లో జరిగిన పనులు, కూలీలకు చెల్లించిన డబ్బులపై బీఆర్‌పీలు ఇంటింటి సర్వే చేపట్టారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. గ్రామ సభలు పూర్తి కావడంతో మండలకేంద్రంలో మండలసభ (ప్రజావేదిక)లో అధికారుల ఎదుట గ్రామాల్లో జరిగిన అవకతవకలు, అక్రమాలపై బీఆర్‌పీలు వివరించారు. ఉపాధి పథకంలో పని చేసే సిబ్బంది సుమారు రూ.12.69లక్షల అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. వీటిని రికవరీ చేయాలని డీఆర్‌డీఏ అదనపు పీడీ శాంతకుమారి అధికారులను ఆదేశించారు.

కార్యదర్శుల సంఘం మండల కమిటీ

తొర్రూరు : పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ మండల నూతన కమిటీని శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా బీ శ్రీను, ప్రధాన కార్యదర్శిగా టీ ఆంజనేయులు, కోశాధికారిగా పీ శేఖర్, అసోసియేట్ అధ్యక్షులుగా జే శ్రావణి, జీ నగేశ్, ఉపాధ్యక్షుడిగా కే ప్రభు, సంయుక్త కార్యదర్శులుగా అశోక్, సీహెచ్ సుమన్, మీడియా కో ఆర్డినేటర్లుగా జీ రాజు, పీ కార్తీక్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఈసీ మెంబర్లుగా చిత్రాంజలి, నీరజ, శోభ, ఉపేందర్, ముక్తీశ్వర్, షరీఫ్, ఉష, మాధవి, అరుణ్‌కుమార్ నియమితులయ్యారు.